ప్రజాశక్తి
ఆదివారం 30 నవంబర్ 2025 5
కర్నూలు

5న మెగా పేరెంట్స్, టీచర్ మీటింగ్

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ప్రభుత్వ ఆదేశాల మేరకు డిసెంబర్ 5న మెగా పేరెంట్స్, టీచర్ మీటింగ్ ను నిర్వహిస్తున్నామని మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కు విద్యార్థులు, తల్లితండ్రులు హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ 3.0 డిసెంబర్ 5న ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు అన్నీ కలిపి మొత్తం 1468 పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో జరగబోతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులను, తల్లితండ్రులను, పూర్వవిద్యార్థులను, సామాజిక కార్యకర్తలకు, దాతలను ఆహ్వానిస్తున్నా మన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు మధ్య బంధం బలపరచడమే మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడే వేదిక ఈ కార్యక్రమం అని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు, వారి మానసిక వికాసం ఎలా ఉంది, ఎక్కడ బలహీనంగా ఉన్నారు, స్పోర్ట్స్‌లో ఎలా ఉన్నారు, ఏ విషయాలలో బాగా సపోర్ట్ చేస్తే పైకి వచ్చే అవకాశం ఉంటుందనే విషయాలను ఉపాధ్యాయు లు తల్లిదండ్రులకు తెలియచేయడంతో పాటు విద్యార్థులకు సంబంధించిన విషయాలను తల్లితండ్రుల నుండి తెలుసుకుని పరస్పరం విద్యాభివృద్ధి కి కృషి చేసే విధంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల ప్రగతి, ప్రవర్తనపై చర్చ జరుగుతుందన్నారు. తల్లిదండ్రులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందచేసి విద్యార్థుల హాజరు, మార్కుకు, ఆరోగ్య వివరాలను అందచేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు 13 రకాల కమిటీలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. డిసెంబర్ 5 న ఉదయం 9 గంటలకు మెగా పేరెంట్స్ టీచర్ సమావేశం ప్రారంభమవుతుందన్నారు. డిసెంబర్ 5 నాటికి పదవ తరగతి సిలబస్ పూర్తి అవగానే 10వ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా 100 రోజుల ప్రణాళికలు అమలు చేస్తున్నామన్నారు. 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, సాయంత్రం సమయంలో స్నాక్స్ ఏర్పాటు చేసి, ఎక్కువ సేపు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. జిల్లా విద్యా శాఖ అధికారి శామ్యూల్ పాల్, సమగ్ర శిక్ష పిఒ లోక్ నాథ్ పాల్గొన్నారు.

ఇల్లు లేని వారు నమోదు చేసుకోవాలి

- కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి

పిఎంఎవై-2.0 గ్రామీణ్ కింద గ్రామీణ ప్రాంతాల్లో అర్హత కలిగి, ఇల్లు లేని వారు నవంబర్ 30లోపు తమ పేరును నమోదు చేసుకునేందుకు చివరి అవకాశమని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి స్థలం ఉన్నవారు, ఇంటి స్థలం లేని వారు సంబంధిత సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా తమ పేరు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

రోడ్ల నిర్మాణానికి రూ.105.66 కోట్లు

జిల్లాలో రోడ్లు భవనాల శాఖ ద్వారా పాడై పోయిన రోడ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.105.66 కోట్లు మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి తెలిపారు. జిల్లాలో రోడ్లు భవనాల శాఖ పరిధిలో 222.18 కి.మీ పొడవుతో రోడ్లకు సంబంధించిన 30 పనులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.105.66 కోట్లు మంజూరు చేసిందని కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా ధనాపురం హోళగుంద రోడ్ (25.80 కి.మీ) నిర్మాణానికి రూ. 13.70 కోట్లు, బైచిగేరి నుంచి పెద్దకడుబూరు రోడ్ (13.750 కి.మీ) నిర్మాణానికి రూ. 6.40 కోట్లు, ఎమ్మిగ నూర్, మాలపల్లి,కోసిగి రోడ్డు (కి.మీ 12.00) నిర్మాణానికి రూ. 7.40 కోట్లు నిధులు మంజూరు అయ్యాయన్నారు. త్వరలోనే ఈ పనులను చేపట్టేందుకు టెండర్లను పిలిచి, ప్రజలకు ఇబ్బంది లేకుండా సకాలంలో పూర్తిచేయాలని

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సిరి

ఐదు ప్రాణాలను బలిగొన్న అతివేగం

- ఆ ఐదుగురు కర్ణాటక వాసులే - దైవదర్శనానికి వచ్చి దుర్మరణం

చిన్నారి మృతదేహాన్ని బయటకు తెస్తున్న స్థానికులు

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

మంత్రాలయ రాఘవేంద్రస్వామి దర్శనం ఇంత దుఃఖాన్ని మిగిలిస్తుందని ఊహించలేదు. అతివేగం ఐదుగురి ఊపిరి తీసింది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ఫార్చ్యూనర్, మారుతి స్విఫ్ట్ డిజైర్ కారు ఢీకొన్న ఘటనలో స్విఫ్ట్ కారులో ఉన్న ఐదుగురు మృతి చెందారు. ఫార్చ్యూనర్‌లోని ఇద్దరికి గాయాలయ్యాయి. మృతుల్లో ముగ్గురు పెద్దలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. గాయపడిన వారిని ఆదోని ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల వివరాల మేరకు... కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా బంగారుపేట నుంచి కర్నూలు జిల్లా మంత్రాలయం రాఘవేంద్ర స్వామి దర్శనానికి వెళ్తుండగా ప్రమాదం జరిగింది. ఫార్చ్యూనర్ కారు ఆదోనికి వెళ్తుండగా వేగంగా ఎదురుగా వచ్చిన స్విఫ్ట్ కారు బలంగా ఢీకొట్టింది. వెంకటేశప్ప (76), ఆయన కుమారుడు సతీష్ కుమార్ (34), కోడలు మీనాక్షి (32), మనువళ్లు బణీత్ గౌడ (5), రిత్విక్ (4)గా గుర్తించారు. మృతదేహాల్లో బాలుని మృతదేహం మాత్రమే కారు నుంచి బయట పడగా మిగిలిన నలుగురు కారులోనే చిక్కుకుపోయి చనిపోయారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. కారు డ్రైవర్, మరో మహిళ గాయాలతో బయటపడ్డారు. ప్రమాదానికి అతివేగం ఒక కారణం కాగా, పొగ మంచు ఉండడం కూడా మరో కారణం. గాయపడిన వారు ప్రస్తుతం ఆదోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పెద్దల ఒడిలోనే ప్రాణాలు కోల్పోయిన చిన్నారి దృశ్యాలు కంటతడి పెట్టించాయి. అదే కారులో పయనిస్తున్న చేతన్, గంగమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. ఫార్చ్యూనర్ కారులో విశాఖపట్నం నుంచి ఆదోనిలో పెళ్లి రిసెప్షన్‌కు వచ్చారు. ఫార్చ్యూనర్ కారులో ఎయిర్ బెలూన్లు ఓపెన్ కావడంతో కారులో ఉన్న ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. వారిని ఆదోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలాన్ని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి సందర్శించి ప్రమాద బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. డిఐజి కోయ ప్రవీణ్, జెసి నూరుల్ కమర్ మాట్లాడుతూ... మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి వారి బంధువులకు అప్పజెప్తామన్నారు. సబ్ కలెక్టర్ కొండయ్య, ఎఎస్‌పి హుస్సేన్ పీరా, ఆదోని డిఎస్‌పి భార్గవి, తహశీల్దార్ శేషఫణి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఎమ్మిగనూరు రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మృతి చెందిన రిత్విక్ (ఫైల్)

వెంకటేశప్ప (ఫైల్)

మీనాక్షి, సతీష్ కుమార్ (ఫైల్)

ఉపాధి పనులు కల్పించాలి

-ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల వ్యవసాయ పనులు లేక గ్రామీణ ప్రాంతాల ప్రజలు సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారని, వలసలు నివారించి ఉపాధి హామీ పనులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి నారాయణ కోరారు. శనివారం జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట రమణయ్యకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కెవి.నారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న, నాయకులు కె.మధు వినతిపత్రం అందజేశారు. వారు పిడికి సమస్యలు వివరిస్తూ జిల్లాలో వ్యవసాయ పనులు లేక గ్రామీణ పేదలు సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారన్నారు. వలసలకు వెళ్లిన సందర్భంగా ప్రమాదాల భారిన పడి ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వారి కుటుంబాల పిల్లలు విద్యకు దూరమవుతున్నారన్నారు. వలసల నివారణ కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉన్నా ఆ పథకం సక్రమంగా అమలు కావడం లేదన్నారు. ఉపాధి హామీ చట్టంలో రాజకీయ జోక్యం పెరిగిందని, క్షేత్రస్థాయి సిబ్బందిపై వేధింపులు జరుగుతున్నాయని, తద్వారా పనులు సరిగా కల్పించలేకపోతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో రెండుపూటల పని విధానాన్ని తీసుకువచ్చి పేదలను పనికి దూరం చేస్తుందన్నారు. పనిచేసిన కూలీలకు వారంలోగా వేతనాలు ఇవ్వాలని చట్టంలో ఉన్నా ఐదు నెలలుగా జిల్లాలో పెండింగ్ వేతనాలు ఇవ్వకపోవడం చాలా దుర్మార్గమని విమర్శించారు. పనిచేసిన కూలీలకు వేతనాలు రాకపోతే ఏం తిని బతకాలని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకం పెట్టిన ఉద్దేశం వేసవిలో గ్రామీణ పేదల వలసలు పోకుండా గ్రామాల్లోనే ఉంటూ పథకాన్ని ఉపయోగించుకొని కుటుంబ పోషణ కోసం పెడితే దాన్ని రాజకీయం చేస్తున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పథకాన్ని నీరుగాడ్చే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. అలాంటి ఆలోచనలు విరమించుకోవాలన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం, జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జిల్లాలో వలసల నివారణకు అడిగిన వారందరికీ పనులు కల్పించి, పనిచేసిన వారంలోగా వేతనాలు వచ్చేలాగా చూడాలన్నారు. రెండు పూటల పని విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా డ్వామా పిడి మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘంగా మీరు ఇచ్చిన డిమాండ్లను జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లతామని తెలిపారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఉల్లి రైతుకు పరిహారమేదీ..?

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

ఖరీఫ్‌లో కర్నూలు జిల్లాలో ఉల్లిమ సాధారణ సాగు 43,817 ఎకరాలు కాగా ఈ ఏడాది 26,696 ఎకరాల్లో ఉల్లి సాగైంది. ఖరీఫ్ సీజన్‌లో ఉల్లిసాగు చేయడానికి పెట్టిన పెట్టుబడి రాక రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంట చేతికొచ్చే సమయానికి గిట్టుబాటు ధర లేక పంటను పొలాల్లోని వదిలేశారు. ఉల్లి పంటను నాలుగు నెలలు రేయింబవళ్లుకంటికి రెప్పలా కాపాడుకున్నా గిట్టుబాటు ధర లేకపోవడంతో అల్లాడుతున్నామని రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉల్లికి గిట్టుబాటు ధర క్వింటాలుకు రూ.1200 కల్పించిన వ్యవసాధికారులు ఏ రైతుకు అవగాహన కల్పించిన దాఖలు లేవు. రైతులను దృష్టిలో ఉంచుకొని హెక్టార్‌కు రూ.50వేల నష్టపరిహారం అందిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పిన మాటలు నేటికీ అమలుకు నోచుకోలేదు. పంట సాగు చేయడానికి చేసిన అప్పులు తీర్చుకోవడానికి ఉపయోగపడతాయని రైతులు చెబుతున్నారు. పిల్లాపాపలను బతికించుకోవాలంటే సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఉందని అంటున్నారు. ఏమి చేయాలో తెలీక దిక్కు తోచని స్థితిలో రైతులు ఉన్నారు.

లేబర్ కోడ్‌లపై ఆగ్రహం : బ్రిటిష్ కాలం నుండి అనేక పోరాటాలు, అశేష త్యాగాలు చేసి కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రద్దుచేసి 2019లో వేతన కోడ్, 2020లో పారిశ్రామిక కోడ్, అదేవిధంగా సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్ కోడు 4 లేబర్ కోడులను తీసుకుని వచ్చింది. ఈనెల 21 నుండి లేబర్ కోడ్‌లు అమలులోకి వస్తాయని 29 కార్మిక చట్టాలు రద్దవతాయని నిర్ణయానికి భారత కార్మిక వర్గం కార్మిక హక్కుల కాలరాసే దినంగా భారతదేశ చరిత్రలో చీకటి రోజుగా నిలిచిపోతుంది. ఈ లేబర్ కోడ్‌ల వల్ల భారతదేశ కార్మిక వర్గం రక్తతర్పణతో త్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని విధానం 12 గంటలకు మారుతుంది. కార్మికులు యజమానులతో జీతభత్యాల కోసం భేరసారాలాడే హక్కును కోల్పోతారు. లేబర్ కోడ్‌లను వ్యతిరేకిస్తూ రైతు, కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కర్నూలులో ఐదు రోడ్ల కూడలి నుంచి రైల్వే స్టేషన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. కర్నూలు జిల్లా ఆదోని, దేవనకొండ, ఎమ్మిగనూరులో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. నంద్యాలలో కోవెలకుంట్ల జంక్షన్ నుంచి ర్యాలీ చేపట్టి కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి డిఆర్‌ఓకు వినతిపత్రం సమర్పించారు. నంద్యాల జిల్లా డోన్, బేతంచర్ల, ఆత్మకూరులో నిరసన తెలిపారు.

పంచాయతీ ఎన్నికలపై చర్చ : పంచాయతీ ఎన్నికలపై గ్రామాల్లో తీవ్రమైన చర్చ సాగుతోంది. రిజర్వేషన్ల కేటాయింపుపై ఉత్కంఠ కొనసాగుతోంది. ప్రస్తుతం ఉన్న కేటగిరిని బట్టి రిజర్వేషన్ ఏవిధంగా వస్తుందో ఎవరి అంచనాలు వారు వేసుకుంటున్నారు. కీలకమైన పంచాయతీలకు సంబంధించి రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చేటట్లు చూడాలని స్థానిక నేతలు ఎంఎల్‌ఎల వద్దకు క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. దీంతో పలుచోట్ల బిసి, ఎస్సీలకు కేటాయించాల్సిన స్థానాలను జనరల్‌కు కేటాయించే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది. ముఖ్యంగా మేజర్ పంచాయతీలపై స్థానిక నేతలు తమకు అనుకూలంగా రిజర్వేషన్ల కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఎంఎల్‌ఎలు సైతం స్థానిక నేతలకు రిజర్వేషన్లపై భరోసా ఇస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. దీంతో గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల వాతావరణం నెలకొంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 910 మంది పంచాయతీలు, 815 మంది ఎంపిటిసి స్థానాలు ఉన్నాయి. 2020 మార్చి నాటికి పంచాయతీ ఎన్నికలు విడతలవారీగా పూర్తయ్యాయి. ఐదేళ్ల కాలం పూర్తవుతుండటంతో పంచాయతీ ఎన్నికలను సకాలంలో నిర్వహించాలని ప్రభుత్వం చూస్తున్నట్లు సంకేతాలు ఉన్నాయి. గడిచిన సెప్టెంబర్ మూడో తేదీన ప్రీ ఎన్నికల షెడ్యూల్కు సంబంధించి ఎన్నికల కమిషన్ ప్రభుత్వానికి లేఖ రాసింది. అందులో పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం ప్రక్రియ మాత్రం ప్రారంభం కాలేదు. గడిచిన బుధవారం సిఎం చంద్రబాబు పార్టీ నాయకులు, కార్యకర్తలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. మరో మూడు, నాలుగు నెలల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇప్పటి నుంచే ప్రజల్లో ఉంటూ ఎన్నికలకు సిద్ధం కావాలంటూ సూచించారు. దీంతో పంచాయతీ ఎన్నికలను వెంటనే నిర్వహించే అవకాశం ఉందనే అంచనాలు నెలకొన్నాయి. పంచాయతీ ఎన్నికలపై గ్రామాల్లో హడావిడి మొదలైంది. అభ్యర్థిగా ఎవరిని నిలబెట్టాలనే కసరత్తు ప్రారంభించారు.

అవీ..ఇవీ..అన్నీ..

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. రాజ్యాంగ ప్రతిజ్ఞ చేయించారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. న్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. మహాత్మా జోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా నివాళు లు అర్పించారు.

సమావేశంలో మాట్లాడుతున్న రవి కుమార్

టీచర్ల ఆటలపోటీలు విజయవంతం

ప్రజాశక్తి-గూడూరు

ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గూడూరు మండలంలో జడ్‌పిహెచ్‌ఎస్ బాలికలు ఆవరణలో మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఆటల పోటీలను ప్రారంభించారు. ఉపాధ్యాయులకు క్రికెట్ పోటీలను జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివి. సారథి శర్మ ప్రారంభించి క్రీడాకారులతో పరిచయం చేసుకున్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్‌ఆటను జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాసిర్ హుస్సేన్ , మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిష్టన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రవికుమార్, కిషోర్ కుమార్, షబ్బీర్ మండలంలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు లో ఫిజికల్ డైరెక్టర్స్ సిరాజ్ , శ్రీనివాసులు ఈ క్రీడా పోటీలను నిర్వహించారు.

'మధ్యాహ్న భోజన' మెనూ చార్జీలు పెంచాలి

-కనీస వేతనం అమలు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

మాట్లాడుతున్న ఎం.గోపాల్

మధ్యాహ్న భోజనం కార్మికులకు మెనూ చార్జీలు పెంచి కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎం గోపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఎపి మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశం స్థానిక కార్మిక కర్షక భవన్‌లో లీలావతమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా నాయకులు ఎం.గోపాల్ మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు కె. సుధాకరప్ప ,అబ్దుల్ దేశాయ్ జి.ఏసు పాల్గొన్నారు. గోపాల్ సుధాకరప్పలు మాట్లాడుతూ, మధ్యాహ్న భోజన కార్మికులు అతి తక్కువ వేతనాలతో పని చేస్తూ విద్యార్థులకు ఇస్తున్న మెనూ చార్జీలు సరిపోక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కూరగాయలు ధరలు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగాయన్నారు. ప్రభుత్వం ధరల పెరుగుదలకు అనుగుణంగా ఒక్కో విద్యార్థికి రూ.20 మెనూచార్జీలు పెంచాలని కోరారు. మధ్యాహ్నం భోజనం కార్మికులకు ఇస్తున్న వేతనం రూ.3000 సరిపోవడంలేదని, ప్రభుత్వం వెంటనే రూ.6000కు పెంచాలనికోరారు. విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుంచి 2026 జనవరి 4 తేదీ వరకు జరుగుతున్న సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జనవరి 4న లక్ష మందితో జరిగే ర్యాలీలో మధ్యాహ్న భోజనం కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్న భోజనం కార్మికులు ప్రభుదాసు, అక్తరున్నీషా, పద్మ, సరోజమ్మ ,ఎస్తేరమ్మ, హాజరయ్యారు.

కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్యం

-ఆసుపత్రిలో 41 లక్షలతో ఆధునీకరించిన 4 గదుల పేయింగ్ బ్లాక్ ను ప్రారంభించిన మంత్రి టిజి.భరత్

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయిలో పేదలకు వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ఆ మేరకు ఆస్పత్రిని ఉన్నత స్థాయికి తీసుకువెళ్తామని కార్మిక, ఫుడ్ ప్రాసెస్ మంత్రి టిజి.భరత్ తెలిపారు. శనివారం ఉదయం సర్వజన ఆసుపత్రిలో రూ.41 లక్షలు ఖర్చుతో ఆధునీకరించిన 4 గదుల పేయింగ్ బ్లాక్ ను పరిశ్రమలు , వాణిజ్యం , ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి.భరత్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి ప్రారంభించారు. అనంతరం మంత్రి టిజి.భరత్ విలేకర్లతో మాట్లాడుతూ కర్నూలు సర్వజన ఆసుపత్రిలో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం పేయింగ్ బ్లాక్‌లో నాలుగు గదుల సముదాయాన్ని ఆధునికరించి ప్రారంభించామన్నారను. ఇందులో ఒకటి సూట్ రూము, మిగిలినవి మూడు ఎసి గదులని , ఇవి కార్పొరేట్ ఆసుపత్రి స్థాయిలో ఉన్నాయన్నారు. డబ్బులు చెల్లించి వినియోగించుకునే వారికి సౌకర్యంగా ఉంటాయని తెలిపారు. ఇంకా ఆస్పత్రిలో అవసరం మేరకు వివిధ విభాగాల్లో ఆధునిక పేయింగ్ బ్లాకులను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. కర్నూలు మెడికల్ కాలేజ్ నుండి ఎంతోమంది ప్రఖ్యాత డాక్టర్లుగా దేశ విదేశాల్లో సేవలు చేస్తున్నారని తెలిపారు. వారి సలహాలు, ప్రముఖ డాక్టర్లను ఆసుపత్రి అభివృద్ధి కమిటీలో తీసుకొని వారి సూచనల మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ ఆసుపత్రిలో ప్రముఖ వైద్యులు సేవలు అందిస్తూ ఉన్నందున , మంచి సౌకర్యాలు ఉన్నందున ప్రక్క నున్న రాష్ట్రాల నుండి జిల్లాల నుండి వైద్య సేవలు పొందడానికి వస్తూ ఉంటారన్నారు. వారికి అన్ని సేవలు ఇక్కడ లభిస్తాయని తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం రెండు మూడు టర్మ్‌లు పనిచేయగలిగితే గుజరాత్ ప్రభుత్వం లాగా ఆంధ్రప్రదేశ్ కూడా గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి మాట్లాడుతూ నూతన పేయింగ్ బ్లాక్ మంత్రి అందించిన రూ. 41 లక్షలు, సిఎస్‌ఆర్ నిధులతో అందుబాటులోకి రావడం శుభ పరిణామం అని, ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు ఉండటం వలన వీటిని ఐసియు లాగా కూడా వినియోగించుకోవచ్చన్నారు. డబ్బులు చెల్లించ గల వారికి అందుబాటులో ఉండే విధంగా చార్జెస్ ఉంటాయని తెలిపారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్లేయింగ్ బ్లాక్ విషయం మంత్రి దష్టికి తీసుకుని వెళ్లిన వెంటనే సానుకూలంగా స్పందించి తమ టి.జి.వి సంస్థ నుండి సిఎస్‌ఆర్ ఫండ్స్ రూపంలో రూ 41 లక్షల నిధులు అందించి ప్రస్తుతం ఈ బ్లాక్ ఏర్పడడానికి మంత్రి భరత్ కారకులయ్యారని , మూడు నెలల లోపల ఈ పనులు పూర్తయ్యాయని తెలియజేశారు. మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టినరసమ్మ , డిప్యూటీ సూపరిండెంట్ లక్ష్మీబాయి, సిఎస్‌ఆర్‌ఎమ్‌పద్మజ , ఆర్‌ఎం ఓ డక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు డాక్టర్ ప్రవీణ్ , రఘునాథ్‌రెడ్డి, జగదీష్, ప్రదీప్, రామాంజనేయులు, ఎపిఎంఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చిరంజీవి, వారి సిబ్బంది పాల్గొన్నారు.

కంపెనీ ప్రెసిడెంట్ పెద్దయ్యకు అభినందనలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ఎపిఎస్‌పిడిసిఎల్ 9 జిల్లాల ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కంపెనీ ప్రెసిడెంట్ గా విద్యుత్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పెద్దయ్య ఎన్నికల పట్ల ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు శనివారం ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో కంపెనీ ప్రెసిడెంట్ పెద్దయ్య ను కలిసి అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుకు కృషి చేస్తానన్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏవైనా ఉంటే తమ దష్టికి తీసుకుని వస్తే అధికారుల, నాయకుల, ఉద్యోగుల సహకారంతో పరిష్కరిస్తామన్నారు. అనంతరం ఆయన ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివకుమార్‌తో కలిసి కర్నూలు విద్యుత్ సర్కిల్ సూపరిండెంట్ ఇంజనీర్ రెడ్డిపోగు ప్రదీప్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉద్యోగుల ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్య పరిష్కారానికి సహకరించాలని ఎస్సీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్య పరిష్కారానికి సహకరించాలని ఎస్ఇ ప్రదీప్ కుమార్ ను పెద్దయ్య కోరారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కంపెనీ ఆర్గనైజింగ్ సంక్షేమ సంఘం సెక్రటరీ సుబ్బన్న, జిల్లా కార్యవర్గ నాయకులు,సభ్యులు, శ్రీనివాసులు, నాగేశేషులు విన్సెంట్, బెలగల్ ఉసేని తదితరులు పాల్గొన్నారు.

పెద్దయ్యకు పూలబొకేను అందజేస్తున్న ఎస్ఇ ప్రదీప్‌కుమార్, ఇతర అధికారులు

స్కూలు బస్సులను తనిఖీ చేస్తున్న రవాణా శాఖ అధికారులు

116 బస్సులకు రవాణా శాఖ నోటీసులు

-విద్యా సంస్థల బస్సులపై రవాణా అధికారులు ముమ్మర తనిఖీలు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వివిధ విద్యా సంస్థలకు చెందిన 116 బస్సులకు నోటీసులు జారీ చేశామని కర్నూలు డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శాంతకుమారి తెలిపారు. రవాణా కమిషనర్ విజయవాడ వారి ఆదేశాల మేరకు రెండు రోజులుగా కర్నూలు జిల్లాలో విద్యాసంస్థల బస్సులపై వాహన తనిఖీ అధికారులు తనిఖీలను శనివారం ముమ్మరం చేశామని అన్నారు. నాలుగు బృందాలుగా ఏర్పాటై జిల్లా మొత్తం ఒక వారం పాటు అనగా ఈనెల 28 నుండి డిసెంబర్ 4వ వరకు తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందులో భాగంగా స్కూల్, విద్యాసంస్థల బస్సులలో తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ , ఎమర్జెన్సీ కిట్స్, ఎమర్జెన్సీ ఎగ్జిట్ ద్వారం వద్ద సీట్లు లేకుండా చూడాలని, హెడ్ లైట్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్లు సహా అన్ని నిబంధనలు పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలో భాగంగా ఈనెల 28, 29న 190 విద్యాసంస్థల బస్సులను తనిఖీ చేసి అందులో నిబంధనలు పాటించని 116 బస్సుల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశామన్నారు. టాక్స్ కట్టని 02 బస్సులను సీజ్ చేసామని తెలిపారు.

సి బెళగల్ పోలీస్ స్టేషన్ లో ఫైళ్లను పరిశీలిస్తున్న డిఎస్‌పి ప్రసాద్‌బాబు

పోలీస్ స్టేషన్‌ను డిఎస్‌పి ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి-సి బెళగల్

సి బెళగల్ పోలీస్ స్టేషన్‌ను డిఎస్‌పి ప్రసాద్ బాబు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిఐ తబ్రేజ్, ఎస్ఐ వేణుగోపాల్ రాజు ఆయన రాకను తెలుసుకొని పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రంక్, ఇసుక అక్రమ రవాణా, మట్టి తరలింపు, గొడవలు, రస్తా, ప్రాపర్టీ రికవరీ, సైబర్, ఇతర సమస్యలపై అడిగి తెలుసుకొని పలు కేసుల పురోగతి స్థితి గతులను పరిశీలించారు. ఫిర్యాదులు వస్తే తక్షణమే పరిష్కారం కన్నా ముందుగా స్పందన చూపాలని సూచించారు.

మహాసభలో మాట్లాడుతున్న ఆనంద్ బాబు

సమస్యల పరిష్కారానికి ఐక్య పోరాటాలు

- ఎపిడికెఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ బాబు

- ఎమ్మిగనూరులో జిల్లా 5వ మహాసభలు ప్రారంభం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

డప్పు కళాకారుల సమస్య పరిష్కారానికి డప్పు కళాకారులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్‌డి.ఆనంద్ బాబు కోరారు. శనివారం పట్టణంలో డప్పు కళాకారుల సంఘం 5వ మహాసభలు జిల్లా అధ్యక్షులు మద్దిలేటి అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. ముందుగా శివ సర్కిల్ నుంచి సోమప్ప సర్కిల్ మీదుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మద్దిలేటి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం తేరు బజారులోని పద్మశాలి కల్యాణ మండపంలో జిల్లా అధ్యక్షులు మద్దిలేటి, మండల కార్యదర్శి తిమ్మప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆనంద్ బాబు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దేవ సహాయం, జిల్లా కార్యదర్శి కరుణాకర్, సిఐటియు జిల్లా నాయకులు గోవిందు, కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు విజయమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆంథోని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డప్పునకు ఎందుకు గుర్తింపునివ్వడం లేదని ప్రశ్నించారు. డప్పులు వాయించేది దళితులు కాబట్టి అంటరానివారిగా వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డప్పు కళాకారుల వయో పరిమితిని 45కు తగ్గించి పింఛను రూ.7 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డులివ్వడంతో పాటు బస్సు, రైలు ప్రయాణల్లో రాయితీ ఇవ్వాలన్నారు. ఇల్లు, వ్యవసాయానికి రెండెకరాల భూమిని మంజూరు చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు అంజి, సహాయ కార్యదర్శి రామాంజి, ఉపాధ్యక్షులు సుధాకర్, కాటికాపరుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మదన గోపాల్, రాజా రమేష్, నాయకులు మెకానిక్ రాజు, గుడికల్ ఆనంద్ పాల్గొన్నారు.

వికలాంగులకు అండగా నిలుద్దాం

- ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు


గోడపత్రికలు కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బీవీ

వికలాంగులకు అండగా నిలుద్దామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి, వికలాంగుల సాధికారిక ఫోరం గౌరవాధ్యక్షులు మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే బీవీ నివాసంలో రాష్ట్ర వికలాంగుల సాధికారత ఫోరం (డిఇఎఫ్) గౌరవాధ్యక్షులు మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు, అధ్యక్షులు బీసీ.నాగరాజు అధ్యక్షతన డిఇఎఫ్ ఆధ్వర్యంలో డిసెంబర్ 14న పట్టణంలోని కుర్ణి కల్యాణ మండపంలో జరిగే ప్రపంచ వికలాంగులు దినోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే బీవీని ఆహ్వానించి, ఆయన చేతుల మీదుగా కరపత్రాలు, గోడపత్రికలను ఆవిష్కరించారు. డిఇఎఫ్ జిల్లా మహిళా విభాగం సభ్యులు శాకం వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షులు ఇస్మాయిల్, మండల అధ్యక్షులు ఎం.రామకృష్ణ, కోకన్వీనర్లు ఉసేని, మహేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ముస్తాక్, రాజశేఖర్ గౌడ్, నరసింహులు, మీడియా విభాగం సభ్యులు సోమప్ప, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పీఠాధిపతులకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - మంత్రాలయం

డాక్టరేట్ అందుకుంటున్న పీఠాధిపతులు

శ్రీమఠం పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థులకు ఆఫ్రికాకు చెందిన మైల్స్ లీడర్‌షిప్ విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. శనివారం స్థానిక శ్రీమఠంలో ఆవరణలోని శ్రీమధ్వ మార్గ కారిడారులో ఉన్న శ్రీయోగేంద్ర సభా మండపంలో అవార్డుతో సన్మానించారు. విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సిలర్ రవి ఆచార్ మాట్లాడుతూ... ఆధ్యాత్మిక, సామాజిక, విద్య, వైద్య సేవల్లో విశిష్ట సేవ చేస్తున్న నేపథ్యంలో మైల్స్ లీడర్‌షిప్ విశ్వవిద్యాలయం వారు గౌరవ డాక్టరేట్‌ను అందజేసినట్లు చెప్పారు. రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి మహా మహోపాధ్యాయ బిరుదాంకితులు రాజా ఎస్.గిరియాచార్యులు, కర్ణాటక రిటైర్డ్ చీఫ్ జస్టిస్ కె.శ్రీధర్ రావు, ఫార్మర్ వైస్ ఛాన్సిలర్ విఆర్.పంచముఖి, మహా మహోపాధ్యాయ డాక్టర్ హరిదాస భట్, హాసన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ టిసి.తారానాథ్, మైల్స్ లీడర్‌షిప్ యూనివర్సిటీ మెంబర్ డాక్టర్ కెటి.రాజేంద్ర కుమార్, శ్రీమఠం ఎఎఒ మాధవ శెట్టి, మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, అసిస్టెంట్ మేనేజర్ ఐపి.నరసింహ మూర్తి, శ్రీగురు సార్వభౌమ సంస్కృత విద్యాపీఠం మాజీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వాదిరాజాచార్, శ్రీసుజయీంద్ర ఆరోగ్య శాల వైద్యులు డాక్టర్ సుధీంద్రరావు పాల్గొన్నారు.

తుంగభద్రపై కర్ణాటక దూకుడు..!

- సీమ కోసం సమాంతర కాలువ

ప్రజాశక్తి - కౌతాళం

రాయలసీమకు జీవనాడి తుంగభద్ర జలాలపై కర్ణాటక ప్రభుత్వం ప్రణాళిక దూకుడు పెంచుతూనే ఉంది. తుంగభద్ర జలాశయంలో పూడిక పేరుతో 32 టిఎంసిల నీరు సామర్థ్యం తగ్గిందని పేర్కొంటూ కర్ణాటకలోని ఎగువ భాగంలో 29 టిఎంసిల సామర్థ్యం గల భద్ర ప్రాజెక్టు నిర్మాణం చేపట్టింది. ఇదే నేపంలో తుంగభద్ర జలాశయం నుంచి ఎగువకు విడుదల చేస్తున్న నీటిలో కోత విధిస్తూనే వస్తున్నారు. రాయలసీమ జిల్లాలకు నీటివాటా తగ్గడంతో ఆయకట్టు సాగు కూడా తగ్గుతూ వస్తోంది. కర్ణాటక ప్రాంతంలో జలచౌర్యం కారణంగా కర్నూలు జిల్లాలోని పశ్చిమ ప్రాంత రైతులకు పూర్తి స్థాయిలో సాగునీరందడం లేదు. ఆంధ్ర, కర్ణాటక మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణానికి కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదించి సహకరించాలని కర్ణాటక జలవనరుల శాఖ మంత్రి బోస్ రాజు ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాసిన విషయం తెలిసిందే. కర్ణాటకలోని రాయచూరు జిల్లా మాన్వి తాలూకా చికల్ పర్వీ, కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం కుంభాలనూర్ వద్ద రెండు రాష్ట్రాలు కలిసేలా మంత్రాలయం మండలం చిన్న మంచాల వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ (0.35 టిఎంసి సామర్థ్యం) నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ అంశంపై శుక్రవారం విజయవాడలో జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, కర్నూలు జిల్లాకు చెందిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి.భరత్‌ను కలిసి అనుమతుల కోసం చర్చించారు. బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం వ్యయం మొత్తం కర్ణాటక ప్రభుత్వం భరిస్తుందని బోస్ రాజు వివరించారు. కర్ణాటక ప్రభుత్వం తుంగభద్ర జలాలపై ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతోంది. రాయలసీమలోని కర్నూలు జిల్లా తుంగభద్ర జలాలపైనే ఆధారపడి ఉంది. తుంగభద్ర జలాలను రాయలసీమ రైతులకు ఉపయోగపడేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

సమాంతర కాలువతో

కౌతాళం మండలం మేళిగనూరు గ్రామం వద్ద తుంగభద్ర నది నుంచి సమాంతర కాలువ నిర్మాణం చేపడితే కర్నూలు జిల్లాలో అనేక ప్రాంతాలకు సాగు, తాగునీరు అందించవచ్చని కీర్తిశేషులు రిటైర్డ్ ఇంజనీర్ సుబ్బారాయుడు ప్రతిపాదించారు. వర్షాకాలంలో 100 టిఎంసిలకు పైగా వరద జలాలు సముద్రం పాలవుతున్నాయని, ఆ జలాలను ఉపయోగంలోకి తీసుకు రావాలని సూచించారు. ప్రతి నియోజకవర్గంలో రెండు చోట్ల ఐదు నుంచి పది టిఎంసిల సామర్థ్యం గల రిజర్వాయర్లను నిర్మిస్తే కర్నూలు జిల్లా మొత్తం సస్యశ్యామలం అవుతుందన్నారు. ఈ వరద కాలువ నిర్మాణం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని, వాటి నమూనాను డిజైన్ చేసి ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సమాంతర కాలువపై దృష్టి సారించాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

సమాంతర కాలువ సాధించుకోవాలి

- రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య

తుంగభద్ర నదిపై సమాంతర కాలువ సాధించుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య కోరారు. సమాంతర లేక వరద కాలువ కోసం గతంలో రైతు సంఘం ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. జిల్లా అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందాలంటే ఈ కాలువ ఎంతో ముఖ్యమన్నారు. రాష్ట్ర మంత్రులు ఈ అంశంపై అధ్యయనం చేయాలని కోరారు. బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం చేపట్టడం వల్ల రెండు రాష్ట్రాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ ప్రాంత రైతులకు ఎలాంటి నష్టమూ జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తుంగభంద్ర నది

అవగాహన కల్పిస్తున్న ట్రైయినీ ఎస్ఐ రాజా కుళ్లాయప్ప

చట్టాలపై అవగాహన అవసరం

- తహశీల్దార్ శోభ సువర్ణ

ప్రజాశక్తి -ఆలూరు

సమాజంలో ప్రతి ఒక్కరూ చట్టాలపై, సమాన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ శోభ సువర్ణ తెలిపారు. శనివారం కురవల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో చర్చి ఆవరణలో సర్పంచి రవి ఆధ్వర్యంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శోభ సువర్ణ, ట్రెయినీ ఎస్ఐ రాజా కుళ్లాయప్ప మాట్లాడారు. గ్రామంలో కుల వివక్ష, బాల్య వివాహాలు, విద్యార్థులు చదువు మానుకోవడం, కాలనీల్లో అభివృద్ధి తదితర సమస్యలపై అవగాహన కల్పిస్తూ సైబర్, డిజిటల్ అరెస్ట్‌పై వివరించారు. ఆర్ఐ బసవన్న గౌడ్, సెక్రటరీ రామలక్ష్మి, వార్డెన్లు మహ్మద్ అలీ, సుజాత, విఆర్ఒ రవి కుమార్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో మండలంలోని ఉపాధ్యాయులకు శనివారం క్రీడా పోటీలు అట్టహాసంగా నిర్వహించినట్లు ఎంఇఒలు జి.రామాంజనేయులు, ఎం.నీలకంఠ తెలిపారు. వారు మాట్లాడుతూ... విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకు లీప్ (LEAP) టోర్నమెంట్‌లో భాగంగా పురుష ఉపాధ్యాయులకు క్రికెట్, మహిళా ఉపాధ్యాయులకు త్రోబాల్ మండలస్థాయి పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ టోర్నమెంట్‌లో క్రికెట్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 16 మంది ఉపాధ్యాయులు, త్రో బాల్ క్రీడలో 12 మంది ఉపాధ్యాయులను డిసెంబరు 13, 14వ తేదీల్లో జరిగే డివిజన్ స్థాయి పోటీలకు ఎంపిక చేశామన్నారు. ఈ పోటీలకు పీడీ జాకీర్ హుస్సేన్, నరసింహ కోచ్‌లుగా వ్యవహరించారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, మన్సూర్, సుంకేశ్వరి పాల్గొన్నారు. **దేవనకొండ** మండలం కుంకనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆటల పోటీలను ఎంఇఒ నిర్మల కుమారి ప్రారంభించారు. ఉపాధ్యాయులకు ఈ ఆటలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఫిజికల్ డైరెక్టర్ రామచంద్రుడు, దేవనకొండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిమ్మప్ప, కరివేముల ప్రధానోపాధ్యాయులు శివప్రసాద్ పాల్గొన్నారు. **హాలహర్వి** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో క్రీడా పోటీలు ప్రారంభించారు. ఎంఇఒ ఈరన్న, హాలహర్వి ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు ఉసేన్ పాల్గొన్నారు.

గోనెగండ్లలో పోటీలను ప్రారంభిస్తున్న విద్యాశాఖ అధికారులు

కౌన్సిల్ అంటే కనీస మర్యాద లేదా..?

- జలహారతికి రూ.5 లక్షలా - కౌన్సిలర్ల నిలదీత

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని మున్సిపాలిటీ పరిధిలో కౌన్సిల్‌కు తెలియకుండానే కార్యక్రమాలు నిర్వహిస్తూ అధికారులు తమను అవమానిస్తున్నారని కౌన్సిలర్ ధ్వజమెత్తారు. శనివారం మున్సిపల్ కౌన్సిల్ హాలులో మున్సిపల్ ఛైర్మన్ లోకేశ్వరి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కౌన్సిల్ సమావేశం 11 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా 12 గంటలయినా కోరం లేకపోవడంతో సభ్యుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అనంతరం ప్రారంభమైన సమావేశం రసాభాసగా సాగింది. కౌన్సిలర్ బాలాజీ మాట్లాడుతూ... కార్తీక మాసం ముగిసిన తర్వాత జల హారతి కార్యక్రమం చేపట్టడంలో ఆంతర్యమేమిటని నిలదీశారు. కార్యక్రమ నిర్వహణకు రూ.5 లక్షల ప్రజాధనం ఖర్చు చేస్తున్నా ఎవరికి సమాచారం ఇచ్చారో చెప్పాలంటూ ప్రశ్నించారు. డిసెంబర్ 1న రాంజల చెరువుకు జలహారతి ఇస్తున్నట్లు పట్టణంలో ఫ్లెక్సీలు వెలిశాయని, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్ల ఫొటోలు లేకపోవడం ఏమిటని నిలదీశారు. మున్సిపాలిటీ నిధులతో కార్యక్రమం నిర్వహిస్తున్నా కౌన్సిలర్లకు ఎందుకు సమాచారం ఇవ్వడం లేదని, కౌన్సిలర్లు అంటే దిష్టిబొమ్మలు అనుకున్నారా అంటూ కౌన్సిలర్ లలిత నిలదీశారు. అమరావతి నగర్‌లో ఎమ్మెల్యే పార్థసారథి చేత మురుగుదొడ్డి నిర్మాణానికి భూమిపూజ చేసి నాలుగు నెలలు గడిచినా ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదని వాపోయారు. ఎందుకు ప్రారంభం కాలేదో చెప్పాలంటూ నిలదీశారు. కౌన్సిలర్ నాగరత్నమ్మ మాట్లాడుతూ... మురుగు కాలువ, రోడ్డు నిర్మించాలని ప్రతిపాదన సిద్ధం చేసినా పనులు ప్రారంభించేందుకు నిధులు లేవని అధికారులు నిర్లక్ష్యం చేయడం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు కలుగజేసుకొని నిధులు లేవని చెప్పడానికి అధికారులకు అధికారం లేదని, కౌన్సిల్ తీర్మానం చేయగానే పనులు మొదలు చేపట్టాలని అన్నారు. అధికారులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటే చూస్తూ ఊరుకోమని నిలదీశారు. జెసిబి మరమ్మతులకు నోచుకోక నెలలు గడిచినా పట్టించుకునే వారే లేరని, పనులు ఎలా జరుగుతాయని కౌన్సిలర్ బాలాజీ నిలదీశారు. వీధిలైట్లు అమర్చే నిచ్చెనకు మరమ్మతులు చేయించాలని కోరినా పట్టించుకునే వారు లేరని వాపోయారు. నిధులు లేవని కారణాలు చెబుతున్న అధికారులకు జల హారతికి రూ.5 లక్షలు ఎలా వచ్చాయంటూ ప్రశ్నించారు. కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... జలహారతికి చేస్తున్న ఏర్పాట్ల గురించి అధికారులు ఎందుకు గోప్యత పాటిస్తున్నారని, బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. రాంజల చెరువు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు. ఈఎస్ఐ ఆస్పత్రి వద్ద రోడ్డు నిర్మించాలని, డ్రెయినేజీ వేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని కౌన్సిలర్ లక్ష్మీదేవి తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మున్సిపాలిటీలో ఒక్క పని కూడా జరగడం లేదని వాపోయారు. ప్రభుత్వాన్ని నిలదీయడం సరికాదని, మున్సిపాలిటీ వైసిపిదే కదా అంటూ కౌన్సిలర్ పార్వతి అభ్యంతర వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో నాలుగేళ్లుగా కోరుతున్నా తమ వార్డులో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని వాపోయారు. పట్టణంలోని వాల్మీకి నగర్ ముస్లిం ఏరియాలో పైపులైన్ ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ పార్వతి ఛైర్మన్ లోకేశ్వరికి వినతి పత్రం అందజేశారు. కౌన్సిలర్ల అభిప్రాయం మేరకు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని ఇన్‌ఛార్జి కమిషనర్ నజీర్ అహ్మద్ తెలిపారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ మహ్మద్ గౌస్, హెల్త్ ఆఫీసర్ సందీప్ కుమార్, డిప్యూటీ ఇంజినీర్లు రామ్మూర్తి, గోపీనాథ్, రాజశేఖర్ రెడ్డి, ఉద్యోగులు వీరారెడ్డి, రవి, పులికొండ, నాగరాజు, కౌన్సిలర్లు ఇంతియాజ్, అశోక్, రాజేశ్వర్ రెడ్డి, కీర్తన, ఇందు, ప్రతిభ, సురేష్, వసీం, లక్ష్మి ఉన్నారు.

అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు

సమస్యలకు పరిష్కారం చూపండి

- సర్వసభ్య సమావేశంలో ఎంపిపి హేమలత

- ఏ సమాచారమయినా ప్రజాప్రతినిధులకూ తెలపాలని అధికారులకు సూచన

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రతి మూడు నెలలకోసారి జరిగే సర్వసభ్య సమావేశంలో సమస్యలు వస్తున్నాయి.. వాటికి పరిష్కారం చూపలేకపోతున్నారని ఎంపిపి జూటూరు హేమలత అధికారులను నిలదీశారు. శనివారం మండల కార్యాలయంలో ఎంపిపి జూటూరు హేమలత అధ్యక్షతన ఎంపిడిఒ అల్లాబకాష్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. బెల్డోన సొసైటీ ఛైర్మన్‌గా ఎంపికైన కొండ రామాంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే పలువురు మండల అధికారులు వారి, వారి శాఖల్లో జరిగిన ప్రగతి నివేదికలను ప్రజాప్రతినిధులకు చదివి వినిపించారు. ఎఒ శ్రీరామ్ ప్రవీణ్ మాట్లాడుతూ... ప్రతి రైతూ ఒకే పంటపై ఆధారపడకుండా వివిధ రకాల పంటలను సాగు చేసేందుకు ప్రయత్నించాలని, ప్రతేడాది వాడే రసాయనిక ఎరువులను తగ్గించి కృత్రిమ ఎరువులు వాడే అలవాటు చేసుకోవాలని సూచించారు. అంతర పంటలు చేసే అలవాటు చేసుకోవాలన్నారు. ట్రాన్స్‌కో ఎఇ జమ్మన్న మాట్లాడుతూ... దేగులపాడు సర్పంచి నీలకంఠ, చిప్పగిరి సర్పంచి గోవిందరాజులు, కుందనగుర్తి సర్పంచి పురుషోత్తం, బెల్డోన సర్పంచి సావిత్రి అడ్డు తగిలి పలు సమస్యలను ట్రాన్స్‌కో ఎఇ దృష్టికి తెచ్చారు. విద్యుత్ స్తంభాలు పాతినప్పుడు గ్రామాల్లో తాగునీటి పైపులైన్లు పగిలిపోతున్నాయని, కనీసం విద్యుత్ స్తంభాలు వేస్తున్నామని తమకు సమాచారం కూడా ఇవ్వకుండా వేయడం ఎంతవరకు సబబని నిలదీశారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శులు కూడా ఎంపిపి దృష్టికి తెచ్చారు. స్తంభాలు పాతేటప్పుడు తాగునీటి పైపులు పగిలిపోతే ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తుతుందని, ముందే సమాచారం అందించి ఎక్కడ పైపులైన్ ఉందో తెలుసుకొని వేసేలా చూసుకోవాలని ట్రాన్స్‌కో ఎఇ జమ్మన్నకు సూచించారు. ఏపీవో జుబేర్ అహ్మద్ మాట్లాడుతూ... ఉపాధి హామీ చట్టంలో జాబ్ కార్డు పొందిన ప్రతి ఒక్కరూ మూడేళ్లలో ఒక్కరోజు కూడా పనులకు వెళ్లకపోతే వారి జాబ్‌కార్డును రద్దు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. పంచాయతీరాజ్ ఎఇ సోమప్ప మాట్లాడుతూ... సిసి రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.10 కోట్లు మంజూరు చేసిందని, పనులను త్వరలోనే చేపడతామని తెలిపారు. ఆస్పిరేషనల్ బ్లాక్ కింద వచ్చే నిధులతో నేమకల్లులో ఆరోగ్య ఉప కేంద్రానికి మరమ్మతులు చేస్తున్నామన్నారు. అనంతరం ఎంపిపి జూటూరు హేమలత మాట్లాడుతూ... సమావేశం జరిగే సమయంలో పార్టీల ప్రస్తావన తీసుకురావడం మంచి పద్ధతి కాదని, కేవలం సమస్యలు, వాటి పరిష్కారానికి నిర్వహించే సమావేశమని తెలిపారు. అనవసరంగా పార్టీలు ప్రస్తావన తీసుకొచ్చి సమస్యలను పక్కదారి పట్టించవద్దని సూచించారు. ఎంపిటిసిలు సుంకన్న, భీమ లింగ, సుమలత, మల్లికార్జున, సరోజమ్మ, సొసైటీ సిఇఒ హరికృష్ణ, డిప్యూటీ ఎంపిడిఒ నాగరాజు, పరిపాలనాధికారి శ్రీనివాసులు, ఎంఇఒ సావిత్రమ్మ, ప్రభుత్వ డాక్టర్ అఫ్రోజ్ జహాన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వెంకటరమణి, వెటర్నరీ డాక్టర్ దినకర్ బాబు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఈరమ్మ, హౌసింగ్ అధికారి కుమార్, వెలుగు సిసి శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి జూటూరు హేమలత

జిల్లా సాధనతోనే అభివృద్ధి

- మున్సిపల్ ఛైర్మన్ లోకేశ్వరి

ప్రజాశక్తి - ఆదోని

జిల్లా సాధనతోనే ఆదోని అభివృద్ధి సాధ్యమని మున్సిపల్ ఛైర్మన్ లోకేశ్వరి తెలిపారు. శనివారం పట్టణంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహం ముందు నిర్వహిస్తున్న దీక్ష శిబిరం 14వ రోజు చేరింది. ఆదోని ముస్లిం మతపెద్ద ఖాజీ అల్తాఫ్ హుస్సేన్, ఇక్బాల్, సద్దాం ఫయాజ్, అప్సర్ బాష, గౌస్, తాహెర్, న్యాయవాది తబ్రేజ్ దీక్షల్లో కూర్చున్నారు. శిబిరానికి మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు, మున్సిపల్ ఛైర్మన్ లోకేశ్వరి, వైస్ ఛైర్మన్ నరసింహులు సంఘీభావం తెలిపారు. లోకేశ్వరి మాట్లాడుతూ... ఆదోని జిల్లా సాధన ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. జిల్లాగా ప్రకటించకపోతే కౌన్సిలర్ పదవి కూడా రాజీనామాకు సిద్ధమని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... ఆదోని ప్రజల ఆకాంక్షను ముఖ్యమంత్రి చంద్రబాబు గుర్తించి జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. టిడిపి సీనియర్ నాయకుడు ఉమాపతి నాయుడు మాట్లాడుతూ... ఆదోని జిల్లాగా ప్రకటించాలని, పరిపాలన సౌలభ్యం కోసం మూడు మండలాలుగా విభజించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఉద్యమం తీవ్రతకు సహకారం అందిస్తామన్నారు. అంతకుముందు జమీల్ షఫీ, న్యాయవాదులు సంఘీభావం తెలిపారు. జిల్లా సాధన కమిటీ నాయకులు నూర్ అహ్మద్, రఘు రామయ్య, కృష్ణమూర్తి, దస్తగిరి నాయుడు, కోదండ, కుంకనూరు వీరేష్, సాయిరాం, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, లక్ష్మి, లక్ష్మీదేవి, ఇందు, దుర్గప్ప ఉన్నారు.

దీక్ష శిబిరానికి సంఘీభావం తెలుపుతున్న కౌన్సిలర్లు

ప్రజా ఉద్యమంతోనే ప్రభుత్వ మెడికల్ కాలేజీ సాధ్యం

- వైసిపి ఇన్‌ఛార్జీ రాజీవ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సంతకాల సేకరణ చేపడుతున్న నాయకులు

ప్రజా ఉద్యమం ద్వారానే ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిలుపుకోగలమని, పిపిపి విధానాన్ని తిప్పికొడతామని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి తెలిపారు. శనివారం పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సర్కిల్ వద్ద రచ్చబండ, కోటి సంతకాల సేకరణ చేపట్టారు.

ఉపాధిలో అవినీతి ఆరోపణలపై విచారణ

ప్రజాశక్తి - మంత్రాలయం

విచారణ చేపడుతున్న అధికారులు

ఉపాధి హామీ చట్టంలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సమయంలో అవినీతికి పాల్పడ్డారని ఇచ్చిన ఫిర్యాదుపై అంబుడ్స్‌మెన్ సురేంద్ర రావు విచారణ చేపట్టారు. గతంలో పని చేస్తున్న సమయంలో ఉపాధి హామీ కూలీల పంపిణీలో ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ అవకతవకలు చేశారని బహిరంగ సామాజిక తనిఖీల్లో కొంతమంది అధికారులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. పీడీ ఆదేశాల మేరకు శనివారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఫిర్యాదుదారులను పిలిపించుకుని విచారించినట్లు చెప్పారు. నివేదిక ద్వారా జిల్లా అధికారులకు అందజేస్తామని తెలిపారు. కొంతమందికి ఉపాధి కూలీలు తమ జాబ్ కార్డు తొలగించారని ఆయన దృష్టికి తెచ్చారు. ఎందుకు తొలగించారని ఫీల్డ్ అసిస్టెంట్‌ను అడగగా... ఈకేవైసీ పడకపోవడం వల్ల జాబ్ కార్డు డిలీట్ అయిందని తెలిపారు. త్వరలోనే జాబ్ కార్డులు మంజూరు చేస్తామని బాధితులకు హామీ ఇచ్చారు. ఏపీవో భక్తవత్సలం, టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మన్న, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మావతి, విద్యాకమిటీ ఛైర్మన్ గనేకంటి గురురాజ, టిడిపి నాయకులు గనేకంటి రామకృష్ణ, రామచంద్ర, ఆర్‌కె.రఘు పాల్గొన్నారు.

రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి కృషి

- టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్

ప్రజాశక్తి - నందవరం

రైతు సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్ తెలిపారు. శనివారం మండలంలోని ముగతి గ్రామంలో 'రైతన్న మీకోసం' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి పంచసూత్రాల అమలు ద్వారా కలిగే లాభాలను వివరించారు. వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించారు. ఇచ్చిన మాట ప్రకారం అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ కింద 46.50 లక్షల మంది రైతులకు రూ.14 వేల చొప్పున జమ చేశారన్నారు. ముగతి గ్రామంలో 1,916 మంది రైతులకు దాదాపు రూ.96 లక్షలు జమ చేసినట్లు తెలిపారు. టిడిపి గ్రామ అధ్యక్షులు గుగ్గిరి నరసింహులు, కొండారెడ్డి, కాపు వీరారెడ్డి, మాజీ సర్పంచి బాలరాజు, దమ్మిడి సోమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ కడుబూరి, మంత్రికి రాజు, ఆటో రవి, రంగన్న, చాకలి రామకృష్ణ, నడిపి నరసన్న, నాగేష్, రంగన్న, సురేష్ గౌడ్, అర్జున్ యాదవ్ పాల్గొన్నారు.

లబ్ధిపత్రాలను అందజేస్తున్న నాయకులు

మహారాజశ్రీ నాల్గవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కర్నూలు

ఓ.ఎస్.నెం. 1215/2022

ఎన్.నాగేశ్వరరెడ్డి. ...వాది

వర్సెస్

టి.రామారావు. ...ప్రతివాది

సమన్సు

పై దావాలోని ప్రతివాది అయినా ప్రామిసరి నోటు మొత్తం 2,14,144.00 ఇందుకు వడ్డీ వగైరాలు వారికి ఇవ్వవలదున ఎన్ని సమనులు ప్రతివాదికి పంపినను ముట్టనందువలన పేపరులో వేయడమైనది. 23.01.2026 ఉదయం 10:30 గంటలకు పై కోర్టు నందు ఏమైనా అభ్యంతరములు ఉన్నచో స్వతంత్రంగా గాని వకీలు ద్వారా గాని హాజరై తెలుపుకొనవచ్చును లేనియెడల మీ పరోక్షముగా తీర్మానింపబడును.

(కోర్టువారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది : 23.01.2026

వాదిపరం వకీలు
P.V.RAMANA REDDY,
B.Sc., B.Ed., B.L.,
Advocate, Kurnool.

IN THE COURT OF THE IIIrd Addl Jr. Civil Judge : Kurnool

I.A. No. 21/2020, In O.S. No. 114/2020

Y. Subramanyam ... Plaintiff/Petitioner

-Vs-

Smt. Pasupuleti Parvathidevi and others ... Defendants / Respondents

3వ రెస్పాండెంటుకు O-39, R-1 & 2 ప్రకారం నోటీసులు

P. ప్రవీణ్ కుమార్, S/o. P. రంగస్వామి, సాయిబాబ నగర్, సాయిబాబ దేవాలయం దగ్గర, కర్నూలు.

పై నెంబర్ దావాలో వాది ప్రతివాదులపైన ప్లైంట్‌లో కనపరచిన 1 నుండి 3 అంశముల పైన దావా దాఖలు చేస్తు దావా షెడ్యూలు ఆస్తిలో ప్రతివాదులు గాని, ప్రతివాదుల తరపు మనుషులుగాని ప్రవేశించకుండా టెంపరవరి ఇంజెక్షన్ ఉత్తర్వు పాలించమని మరియు వాది హక్కుకు బంగం కలిగించకుండా పై అర్జి దాఖలు చేసినాడు. ఇందులో 3వ రెస్పాండెంటు (3వ ప్రతివాది) అయిన నీకు ఆక్షేపణ ఉన్న 28-01-2026 తేది పగలు 10:30 గం॥కు పై కోర్టులో హాజరై తెలుపు కొనవలయును. లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

బి. కృష్ణమూర్తి
వాది/అర్జిదారుపరం అడ్వకేటు,
కర్నూలు.

In the Court of the Prl. Jr. Civil Judge, KURNOOL.

O.S. No. 261/2022

K. Purushotam Reddy ... Plaintiff

-Vs-

S. Sudhakar Reddy, S/o. S.V. Thimmareddy, Govt. Employee, H.No. 3/129, Peddapadu (V), Kurnool (M) & (Dt.)

Presently Residing at S.S.R. Water Servicing Opp. Fire Station Adone Road, N.H. 167, Yemmignaur Town, Kurnool Dt. - 518360. ... Defendants

ప్రతివాదికి దావా సమన్సు

పై నెంబర్ దావాలో వాది, ప్రతివాది నుండి దావా మొత్తం రూ॥ 2,30,625-00 ముందువడ్డీ, కోర్టు ఖర్చులు రాగోరి దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 12-12-2025 తేదీన పగలు 10-30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును లేని నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

సి. లోకేశ్వరయ్య,
సి. శాంతమూర్తి,
సి. పవన్ కుమార్,
వాదిపరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి గారి కోర్టులో

ఐ.ఎ.నెం.537/2024 అఆ ఎ.యస్.నెం. /2024

వి.రాజేశ్వరి ... అర్జీదారు/అప్పిలెంటు

-వర్సెస్-

వి.రామదాసు (Died by his L.Rs)
ఆర్.3. వి.లక్ష్మి భర్త లేటు వి.రామదాసు,
ఆర్.4. వి.రాజారాములు తండ్రి లేటు వి.రామదాసు,
ఆర్.5. వి.సురేంద్ర తండ్రి లేటు వి.రామదాసు,
ఆర్.6. వి.దేవి తండ్రి లేటు వి.రామదాసు,
అందరి నివాసము.కొట్టాల గ్రామం,వెల్దుర్తి మండలం, కర్నూలు జిల్లా. ... రెస్పాండెంట్లు

రెస్పాండెంట్లు నెం.3 నుండి 6 వరకు నోటీసులు

ఇందుమూలముగా పైన కనబరచిన ఐ.ఎ.నెం.537/2024 లో 3 నుండి 6 రెస్పాండెంట్లు అయిన మీకు తెలియజేయడం ఏమనగా పై అర్జీలో అప్పీలు వేయడానికి అయిన delay ను condone చేయమని కోరుతూ పై అర్జీని వేసియున్నారు. కావున సదరు విషయమై 3 నుండి 6 రెస్పాండెంట్లు అయిన మీకు ఆక్షేపణ ఉన్న యెడల 19-12-2025 వ తేది ఉదయం 10.30 గంటలకు మీరుకాని మీ తరపున అడ్వకేటు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేని యెడల సదరు అర్జీ నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు

తేది : 19-12-2025

కె.లోకేశ్వరరెడ్డి
వాది పరం అద్వకేటు
కర్నూలు.

IN THE COURT OF THE IIIRD ADDL SR.CIVIL JUDGE : KURNOOL. O.S.NO.114/2020

Y.Subramanyam. ....Plaintiff

Vs

Smt.Pasupuleti Parvathi Devi and Others. ...Defendants

3వ ప్రతివాదికి దావా సమన్సు

పి.ప్రవీన్ కుమార్ తండ్రి పి.రంగస్వామి, సాయిబాబా నగర్, సాయిబాబా దేవాలయం దగ్గర, కర్నూలు.

పై నెంబర్ దావాలో వాది, ప్రతివాదులపైన ఈ క్రింద కనపరచిన అంశములపైన షెడ్యూలు దావా ఆస్థిపైన దావా దాఖలు చేసినాడు.

1) To declare the title of plaintiff that the plaintiff is the absolute owner of the plaint schedule plot No.49 by declaring that the Regd. Gift deed dated 5/12/2015 which executed by D1 in favour of D2 and D3 its document No.9245/2015 of SRO of Kurnool is a sham null and void document and not binding upon the plaintiff and the same may be communicated to the Joint Sub-Registrar, Kurnool for deleting their names of entries from the record of registration.
2) For Consequential Relief of permanent injunction restraining the defendants 1 to 3, their men or agents from interfering into the plaint schedule plot.
3) For the cost of the suit and

ఇందులో 3వ ప్రతివాది అయిన నీకు ఆక్షేపణ ఉన్న 28-01-2026వ తేదిన పగలు 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకొనవలయును. లేని యెడల నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

షెడ్యూలు :

The plot bearing No.49 which is situated in Sy.No.6 of Dinnedevarapadu village and it is within the SRO of Kurnool and within the Dist. Regn. Office, Kurnool and its boundaries are:-

East : Plot No.47
West : Plot No.51
North : Plot No.48
South : 25 feet road

MEASUREMENTS:-

East - West - 40 feet
North - South - 60 feet.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 28-01-2025

బి. కృష్ణమూర్తి,
వాదిపరం అడ్వకేటు, కర్నూలు.

మిస్సింగ్ దస్తావేజు

నా క్లయింట్ జి. యుగంధర్ రెడ్డి తండ్రి జి వెంకటరెడ్డి, వెంకటేశ్వర నివాస్, బళ్ళారి రోడ్ కర్నూలు సిటీ. కర్నూలు మార్కెట్ యార్డ్ షాప్ దగ్గర నుండి ఇంటికి రాత్రి వేళ బయలుదేరి వెళుతుంటే డి.లింగన్న దగ్గర కొనుగోలు చేసిన సర్వే నెంబర్ 118/A, ప్లాట్ నెంబర్ 22 లింక్ దస్తావేజు నెంబర్ 2656/2013. కొత్త బస్టాండ్ సమీపంలో పోగొట్టుకున్నాడు. ఈ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల నా క్లైయింట్ కు గాని, మా న్యాయవాదుల ఆఫీస్ దగ్గరకు గాని తెచ్చి ఇవ్వగలరు. అట్టి తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వగలము. ఈ లింక్ దస్తావేజు ఎవ్వరికి ఉపయోగం లేదు. కావున దొరికిన వారు తెచ్చి మా న్యాయవాదులకు ఇవ్వగలరని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాం.

ఇట్లు
కె. బలరాముడు
పి. మురళి
ఎం. ఎల్. కాంతమ్మ
న్యాయవాదులు
ఆఫీస్: 64-19A
మునిసఫ్ కోర్ట్ రోడ్ కర్నూలు.
సెల్ : 9849722621

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE :KURNOOL

I.A No. /2025 in I.P. NO. 11 /2024

Mangali Jayanna ... Petitioner

-Vs-

K.Madhu Kiran and 20 others ... Respondents

NOTICE TO RESPONDENTS NO. 4,13,15,20

R4. M. Subramanyam S/o M. Subbarao, R/o H.No. 77-40-14-1, Ayyappa Swamy Nagar, Kurnool Dist.
R13. K.Sowdanna S/o K.Karenna, R/o H.No.2/16, Ulchala Village, Kurnool Dist.
R15. G.Suresh S/o Paramesh Parappa, R/o H.No.45/2 K.33, Opp. Sri Sai Pyscho Therapy Clinic, V.R. Colony, Road no.7, Kurnool Dist.
R20. P.G. Chandra Sekhar S/o P.G. Krishna, R/o H.No.91/4-3/5-5, Balaji Nagar, Stantanpuram, Kurnool Dist.

పై తెల్పిన అర్జీదారుడు తనను దివాలాదారునిగా తీర్మానించమని కోరుతూ పై కోర్టులో అర్జీదాఖలు చేసియున్నాడు. ఇందులో 4,13,15,20 రెస్పాండెంట్లు అయిన మీకు పై కోర్టు నుండి పలుమార్లు నోటీసులు పంపినను మీకు చేరనందున పై కోర్టు వారు ఈ పత్రిక ద్వారా మీకు తెలుపమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున 4,13,15,20 రెస్పాండెంట్లు అయిన మీకు ఏమైనా ఆక్షపణ ఉన్న యెడల వాయిదా తేది 05-01-2026 ఉదయం 10.30 గంటలకు మీరుకాని మీ తరపున న్యాయవాది ద్వారా గాని పై కోర్టులో హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేని యెడల సదరు అర్జీ నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 05-01-2026

S. Chandra Sekhar,
B.Naga Lakshmi Devi,
Advocates for Petitioner
Kurnool.

సిసిఐ నిబంధనలు సడలించాలి

- పత్తి పంటను పూర్తిగా కొనుగోలు చేయాలి - కపాస్ కిసాన్ యాప్‌ను ఎత్తేయాలి : రైతుసంఘం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

సిసిఐ నిబంధనలను సడలించి, పత్తి పంటను పూర్తిగా కొనుగోలు చేయాలని రైతుసంఘం నాయకులు కోరారు. డిసెంబర్ 1న తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు లక్ష్మీ నరసయ్య, అబ్దుల్లా మాట్లాడారు. ఈ ఏడాది రాష్ట్రంలో, జిల్లాలో పత్తి పంట ఎక్కువగా సాగు చేశారని, ఇటీవల కురిసిన వర్షాల వల్ల పత్తి పంట దెబ్బతిని దిగుబడి తగ్గిందని తెలిపారు. పత్తి క్వింటాకు కనీస మద్దతు ధర రూ.8,110 ప్రకటించిందని, తేమశాతం పేరుతో క్వింటాకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు దళారులకు అమ్ముకునే పరిస్థితి రైతులకు దాపురించిందని చెప్పారు. సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ రైతులు తెచ్చిన పత్తిని పూర్తిగా కొనుగోలు చేయకుండా వివిధ కారణాలతో తిరిగి పంపిస్తున్నారని తెలిపారు. వాహనాల్లో తెచ్చిన పత్తి బాడుగలు కట్టలేక రైతులు కంటతడి పెడుతున్నారన్నారు. కపాస్ కిసాన్ యాప్‌లో పంట ఆన్‌లైన్ నమోదు కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యాప్‌ను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఉల్లి, మిరప పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ అమలు కాలేదని, రైతులకు హెక్టారుకు రూ.50 వేలు అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఇప్పటివరకు డబ్బులు రైతుల ఖాతాలో జమ కాలేదన్నారు. అకాల వర్షాల వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నా ప్రభుత్వం కనీస మద్దతు ధర, ఆర్థిక సహాయం ఇవ్వకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. ప్రభుత్వం స్పందించి రైతులకు సహకారం అందించకపోతే రైతుసంఘం ఆధ్వర్యంలో డిసెంబర్ 1న కలెక్టరేట్, ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం, ఎమ్మిగనూరు తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. సిఐటియు నాయకులు పి.గోవిందు, రైతు సంఘం నాయకులు యు.లక్ష్మి నరసయ్య, ఎం.అబ్దుల్లా, రాఘవరెడ్డి, బి.రాజు, నామాల రాముడు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రైతు సంఘం నాయకులు

వినతి పత్రం అందజేస్తున్న జాకీర్

శ్మశాన వాటికకు ప్రహరీ నిర్మించాలి

- వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ జాకీర్

ప్రజాశక్తి - హోళగుంద

హోళగుందలోని మైనారిటీ శ్మశాన వాటికకు ప్రహరీ నిర్మించాలని, ఈద్గా మైదానానికి కూడా ప్రహరీ నిర్మించి మైనారిటీల అభ్యున్నతికి కృషి చేయాలని వక్ఫ్ బోర్డు మాజీ డైరెక్టర్ జాకీర్ కోరారు. శనివారం ఆయన కర్నూలులోని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సబిహా పర్వీన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మైనారిటీ నియోజకవర్గంలోని మైనారిటీల సమస్యలపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ... మైనారిటీలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ఎప్పటికప్పుడు వివరించాలని, ప్రభుత్వం ద్వారా విద్య, ఉపాధి నైపుణ్య శిక్షణ తదితర అవకాశాలను కల్పించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని కోరారు. స్పందించిన ఆమె మాట్లాడుతూ... త్వరలోనే ఈద్గా, శ్మశాన వాటికకు ప్రహరీ నిర్మించేలా వక్ఫ్ బోర్డు ద్వారా నిధులు మంజూరు చేసేలా ప్రణాళికలను వక్ఫ్ బోర్డు ఉన్నతాధికారులకు పంపుతామన్నారు. మైనారిటీ నాయకులు కె.సద్దాం పాల్గొన్నారు.

మనిషికి అవయవాల్లో కళ్లు ప్రధానం

- టిడిపి ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

కంటి పరీక్షలు చేసుకుంటున్న రాఘవేంద్ర రెడ్డి

ప్రతి మనిషి జీవితంలో కళ్లు ప్రధాన అవయవమని, దాని రక్షణపై దృష్టి సారించకుంటే జీవితం చీకటిమయం అవుతుందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని మాధవరం గ్రామంలో ఎమ్మిగనూరుకు చెందిన ఆర్‌కె కంటి వైద్యశాల ఆధ్వర్యంలో కంటి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రాఘవేంద్రరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. సుమారు 20 ఏళ్ల అనుభవం ఉన్న వైద్యులు డాక్టర్ హేమంత్ కుమార్ చేపట్టిన ఈ కార్యక్రమంలో దాదాపు 200 మందికి పైగా వైద్య సేవలు వినియోగించుకున్నారని తెలిపారు. పిఆర్ఒ ఆనందరావు, ఆస్పత్రి సిబ్బంది రాఘవేంద్ర, కుమార్, ఇక్బాల్, ఇస్మాయిల్, శాంతి, కవిత, నటరాజ్ స్వామి, శేఖర్ పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించి, ప్రాణాలు కాపాడుకోండి

- డీఎస్పీ హేమలత

ప్రజాశక్తి - ఆదోని

హెల్మెట్ ధరించి, రోడ్డు ప్రమాదాల నుంచి బయట పడి ప్రాణాలను కాపాడుకోవాలని ఆదోని డీఎస్పీ హేమలత తెలిపారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీని శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఆదోనిలోని ఎన్‌టిఆర్ విగ్రహం నుంచి మున్సిపల్ ప్రధాన రోడ్డు మీదుగా వైఎస్‌ఆర్ విగ్రహం మీదుగా పోలీసులు హెల్మెట్ ధరించి, బైక్‌పై ర్యాలీ నిర్వహించారు. అతివేగం ప్రమాదకరమని, రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలకు గురి కాకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో మెలగాలని కోరారు. సిఐలు శ్రీరామ్, రాజశేఖర్ రెడ్డి, రామలింగయ్య, మహ్మద్ గౌస్, నల్లప్ప, ఎస్‌ఐలు రామనాథ్, మహేష్, శాంత కుమార్, పోలీసులు ఉన్నారు.

అవగాహన ర్యాలీలో మాట్లాడుతున్న డీఎస్పీ హేమలత

గీతా జయంతికి విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి - మంత్రాలయం

విద్యార్థులకు భగవద్గీత శ్లోకాల పోటీలు నిర్వహించామని, గెలుపొందిన వారికి గీతా జయంతి సందర్భంగా బహుమతులు ప్రదానం చేయనున్నట్లు జీనియస్ గ్లోబల్ స్కూల్, శ్రీవైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.రాఘవేంద్ర తెలిపారు. శనివారం పాఠశాల కరస్పాండెంట్ గంగాధర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక శ్రీవైష్ణవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోని విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డిసెంబర్ 1న గీతా జయంతి సందర్భంగా ఎంఇఒలు మొయినుద్దీన్, రాఘన్న, టిడిపి నాయకులు అశోక్ రెడ్డి, వైసిపి నాయకులు శివ, ప్రిన్సిపల్, ఎఒ రాఘవేంద్ర, ప్రధానోపాధ్యాయులు అశ్విని హాజరయ్యారు. తెలుగు మాస్టర్ శ్రీకృష్ణ తప్పొప్పుల పరిశీలకులుగా వ్యవహరించారు. సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు డిసెంబర్ 1న స్థానిక పాత ఊరులో ఉన్న ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర బహుమతుల ప్రదానం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

శ్లోకాల పోటీలు నిర్వహిస్తున్న సిబ్బంది



గిరిజన గురుకుల పాఠశాల క్రీడాకారులకు కలెక్టర్ ఆర్థికసాయం

ఆర్థిక సాయం అందజేస్తున్న రమేష్

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరులోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలికల పాఠశాల, ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల క్రీడాకారులకు కలెక్టర్ డాక్టర్ సిరి రూ.15 వేల చెక్కును ఇచ్చినట్లు శనివారం జిల్లా గిరిజన సంక్షేమ అధికారి డి.రమేష్ తెలిపారు. రాష్ట్రస్థాయి అండర్-17లో గిరిజన గురుకుల బాలికలు పి.ఐసమ్మ, బి.వైష్ణవికి రూ.10 వేలు, బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థి టి.సంజీవ్ రాజుకు రూ.5 వేల చెక్కును ఇచ్చినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ... పాఠశాలల నుంచి ప్రతేడాది జిల్లా, జోనల్, రాష్ట్రస్థాయి క్రీడల్లో రాణిస్తున్నారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు కె.రేఖమణి, పి.జమ్మన్న ఆధ్వర్యంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రమేష్ చేతులమీదుగా చెక్కులను విద్యార్థులకు అందించారు. వైస్ ప్రిన్సిపల్ మెర్రి ఫ్లోరెన్సీ, వార్డెన్ మల్లేశ్వరి, ఉపాధ్యాయులు రాజేంద్ర, మల్లికార్జున, పరమేష్, లిఖిత, రంగమ్మ, సుగుణ, సంగీత, సూర్య ప్రకాష్, విజయకుమారి, పెద్దయ్య, శంకర్, రామన్న, అరుణ, వ్యాయమ ఉపాధ్యాయులు కె.కృష్ణ, శివ ప్రతాప్ పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు ఘనస్వాగతం

ప్రజాశక్తి - హోళగుంద

మెగా డీఎస్సీ 2025లో ఎంపికై మండలంలో వందవాగిలి జిల్లా పరిషత్ కన్నడ పాఠశాలలో పాఠశాలలో కొత్తగా చేరిన ఉపాధ్యాయులకు శనివారం ఘనస్వాగతం పలికారు. ముఖ్య అతిథులుగా ఎస్ఐ దిలీప్ కుమార్, స్మైల్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీనారాయణ హాజరయ్యారు. కొత్తగా ఉపాధ్యాయ వృత్తిలో చేరిన వారికి సర్పంచి కె.శేషన్న, ఎస్ఎంసి ఛైర్మన్ గౌరవ మారెమ్మ, లింగన్నలు శాలువా, పూలమాల వేసి సన్మానించారు. పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎస్.కలాం బాష, కె.సుమిత్రకు పూలమాల వేసి సన్మానించారు. అలాగే ఎస్ఐ దిలీప్ కుమార్‌కు, శేషన్న, డి.లింగన్న, వెంకోబప్ప, సత్యనారాయణరెడ్డి, రాజగోపాల్ రెడ్డి, కార్లింగ, ఎం.వేలిగిరి శాలువా, పూలమాల వేసి సన్మానించారు. ఇన్‌ఛార్జీ ప్రధానోపాధ్యాయులు హెచ్‌వై.శేషాద్రి, పిఎస్ ప్రధానోధ్యాయులు జంబునాథ, స్వాతి, ఉషా, వై.రమేష్, బి.రమేష్, మాన్వి హనుమంతప్ప, కె.అశోక్, ఆదోని నృపతుంగ పాల్గొన్నారు.

జిల్లా ఉద్యమాన్ని నీరుగార్చొద్దు

- సాయి ప్రసాద్ రెడ్డిపై ఉమాపతి నాయుడు ఫైర్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని జిల్లా సాధనకు పార్టీలకతీతంగా నిర్వహిస్తున్న ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం మానుకోవాలని టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు హితవుపలికారు. ఆదోనిలో జిల్లా సాధనకు నిర్వహించిన దీక్ష శిబిరం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబుపై మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. శనివారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 13 జిల్లాలు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకుంటున్న మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డికి.. అప్పట్లో కూడా ఆదోని జిల్లా కోసం ఉద్యమాలు జరిగాయని, కనపడలేదా అని నిలదీశారు. శిబిరం వద్ద తామున్నామన్నా ఇంగితజ్ఞానం కూడా లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబుపై విమర్శలు చేసినా ప్రశ్నించకుండా ఆయన విజ్ఞతకే వదిలేశామన్నారు. ప్రజలకు పరిచయం లేని వ్యక్తి పార్థసారథి చేతిలో ఓడినా ఇంకా మైకం నుంచి బయటపడలేదని ఎద్దేవా చేశారు. దీక్ష శిబిరంలో రాజకీయాలు మానుకొని పూర్తిస్థాయిలో తోడ్పాటునందించాలని తెలిపారు. టిడిపి పట్టణ, మండల అధ్యక్షులు తిమ్మప్ప, శివప్ప, నాయకులు రంగస్వామి నాయుడు, జిందె శంకర్, లక్ష్మీనారాయణ, రంగన్న, మదిరె వీరేష్, వీరేష్, రాజారత్నం ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉమాపతి నాయుడు

రైతులకు కూటమి ప్రభుత్వం అండ

-కల్లపరి గ్రామంలో రైతన్న మీకోసం

ప్రజాశక్తి -కోడుమూరు

మండల పరిధిలోని కల్లపరి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, టిడిపి మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, సింగిల్‌విండో ప్రెసిడెంట్ కోడుమూరు, లద్దగిరి, మండల టిడిపి నాయకులు గ్రామ రైతులు, సచివాలయ సిబ్బంది, అగ్రికల్చర్ సిబ్బంది కార్యక్రమంలో పాల్గొని గ్రామ రైతు ఇంటి దగ్గరికి వెళ్లి వారికి రైతన్న మీకోసం కార్యక్రమం గురించి చెప్పి వారికి కావలసినటువంటివి తెలుసుకొని వాటిని నివేదికలు తయారు చేశారు. రైతన్న మీకోసం లో ఉన్నటువంటి పంచ సూత్రాలను ఎమ్మెల్యే తెలిపారు. నీటి భద్రత ప్రతి రైతు కూడా నీటిని భూమిలో ఇంకిపోయేటట్టు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని భూమిలో జలవనరులు పెరిగేటట్టు చూసుకోవాలని ముఖ్యంగా ప్రతి రైతు కూడా డ్రిప్పు పద్ధతిలో వాడకం ఖచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని 100శాతం సబ్సిడీ కింద ఇస్తున్నందువలన ప్రతి రైతుకు వినియోగించుకోవాలని తెలిపారు. రెండవది డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేసుకోవాలని ఒకే పంటను ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయడం వలన పండించిన పంటకు మార్కెట్ ధర ఉండక రైతులు ఇబ్బంది పడాల్సిన పరిస్థితిలు తలెత్తునని తెలుపుతూ మిశ్రమ పంటలు సాగు చేసి అధిక దిగుబడును పొందాలని తెలిపారు. అగ్రిటెక్ విధానంలో టెక్నాలజీతో రైతులు పంటను పండించాలని తద్వారా అధికాదాయం పొందవచ్చని దానికోసం సబ్సిడీలు ప్రోత్సహిస్తు న్నామని డ్రోన్లు, తైవాన్ స్ప్రేయర్లు వంటి వాటిని ఇతర టెక్నాలజీకి సంబంధించిన పనిముట్లను వాడాలని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా రైతు పండించిన పంటకు అధిక ధర వచ్చే విధంగా ఇంటి అవసరాలకు కాకుండా వివిధ రకాలైనటువంటి ప్రొడక్ట్స్ తయారు చేయడానికి ఫుడ్ ప్రాసెసింగ్ ద్వారా సబ్సిడీలు అందించి రైతుకు మేలు చేసేటట్టు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం నుంచి మద్దతుగా రైతన్నలకు అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ అంటే పథకాలను అతివృష్టి, అనావృష్టి కారణాలతో నష్టపోయిన రైతులకు పంట నష్ట పరిహారం, ఉల్లి రైతులకు హెక్టార్కు రూ.50,000 చొప్పున గరిష్టంగా రెండు హెక్టార్లకు రూ.లక్ష చొప్పున ఇవ్వడం జరుగునని ఎమ్మెల్యే తెలిపారు. పాడి రైతులకు అండగా పరిశుద్దానా టీకాలు గోకులాలు, పశుగ్రాసాల పెంపకం నీళ్ల తొట్టెల నిర్మాణం వంటి వాటిని పాడి పరిశ్రమ అభివృద్ధికి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు అన్ని విధాల సహకరిస్తామన్నారు.



రైతన్న మీకోసం కార్యక్రమంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

ప్రమాద బాధితులను పరామర్శించిన మంత్రి టిజి భరత్, జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్ : ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామ సమీపంలో జరిగిన కారు ప్రమాద బాధితులను రాష్ట్ర పరిశ్రమలు , వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టిజి.భరత్ , జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి శనివారం కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కాజువాలిటీలోచికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కోటేకల్ గ్రామ సమీపంలో జరిగిన ఘోర కారు ప్రమాద ఘటన లో గాయపడ్డ కర్ణాటక రాష్ట్ర కొల్లార్ జిల్లా బంగారు పేట వాస్తవ్యులు ఒకే కుటుంబానికి చెందిన గంగమ్మ(55), చేతన్ కుమార్(25) చికిత్స పొందుతున్న వారికి అందుతున్న చికిత్స వివరాల గురించి డాక్టర్లతోఅడిగి తెలుసుకున్నారు. వారికి అత్యంత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లును ఆదేశించారు. ఈ పర్యటనలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, సిఎస్ ఆర్ఎం పద్మజ , ఆర్ఎం డాక్టర్ వెంకటరమణ, డిసిహెచ్ఎస్ జఫరుల్లా, సంబంధిత డాక్టర్లు పాల్గొన్నారు.

కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులతో మంత్రి, కలెక్టర్ , తదితరులు

ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎయిడ్స్ పైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని క్లస్టర్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.శ్రీనివాస్ పేర్కొన్నారు . ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా క్లస్టర్ యూనివర్సిటీ సిల్వర్ జూబ్లీ కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్లాకృష్ణ ఆధ్వర్యంలో శనివారం క్విజ్ వ్యాసరచన పోటీలను రిజిస్ట్రార్ డాక్టర్ జి.శ్రీనివాస్ ప్రారంభించారు. రిజిస్ట్రార్ డాక్టర్ జి.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎయిడ్స్ నిర్మూలనకు ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నాయన్నారు. క్లస్టర్ యూనివర్సిటీలో నివారణ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న మన్నారు. క్లస్టర్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్స్ డీన్ డాక్టర్ నాగరాజ్ శెట్టి, సిల్వర్ జూబ్లీ కళాశాల కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్లా కృష్ణ, తెలుగు అధ్యాపకులు డాక్టర్ మల్లయ్య, వాణిజ్య విభాగం అధ్యాపకులు దలవాయి శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

విద్యార్థులను శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంచడంలో క్రీడలు ప్రథమంగా ఉంటాయని క్లస్టర్ ప్రిన్సిపల్ అన్వర్ బాష తెలిపారు. స్థానిక మాధవనగర్ లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపల్ మహమ్మద్ అల్తాఫ్ అధ్యక్షతన శనివారం నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. ముం దుగా క్లస్టర్ ప్రిన్సిపల్, ఈ కిడ్స్ విభాగం కోఆర్డినేటర్ అరుణ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడలను ప్రారంభించారు. అనంతరం అన్వర్ బాష మాట్లాడుతూ క్రీడలు జీవితంలో ఒక అంతర్భాగ మని, జట్టుకృషి, నాయకత్వ లక్షణాలు ప్రోత్సహించడంలో కీలకపాత్ర వహిస్తాయని అన్నారు. పిల్లలు ఇష్టపడే క్రీడలను నేర్పించడం తల్లిదండ్రులు బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ముందుగా నారాయణ ప్రీమియర్ లీగ్ జెండాను ఎగురవేసి వేయగా, చిన్నారులు మార్చ్ పాస్ట్‌తో అతిధులకు గౌరవం చేశారు. ఎన్‌పి ఎల్‌లో భాగంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. స్కూల్ ఎ జి ఎం రమేష్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ రాధ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతన్న విద్యార్థి, వేదికపై రిజిస్టార్, అధ్యాపకులు , తదితరులు

మేనేజర్ చిన్నరాముడుకు వినతి ఇస్తున్న మీసాల సుమలత

పేదల సొంతింటి కల నెరవేర్చండి

ఇంటి బాడుగ లు కట్టలేక పోతున్నాం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రభుత్వాలు మారిన పేదల సొంతింటి కల నెరవేరడం లేదని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కర్నూలు నగర అధ్యక్షురాలు మీసాల సుమలత తెలిపారు. శనివారం కర్నూలు నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ చిన్నరాముడును కలిసి వినతి పత్రం అందజేశారు. ఇంటి బాడుగలు పెరుగుతున్నాయని, తెచ్చినప్పులకు వడ్డీ పెరుగుతుంది టీ ట్కో ఇంటి తాళాలు అర్హులైన పేదలకు ఇవ్వాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ కర్నూలు నగర అధ్యక్షురాలు మీసాల సుమలత మాట్లాడుతూ సొంత ఇంటి కల నెరవేరుతుందని నాటి నేటి ప్రభుత్వానికి అప్పులు తెచ్చి బ్యాంకులలో చలానాల కట్టి నేటికీ ఇంటి తాళాలు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అర్హులైన పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చాలని కోరారు. నాగన్న మీనాక్షి దానేశ్వరి పాల్గొన్నారు.

ప్రధాని రాకకోసం ఏర్పాటు చేసిన రోడ్లను పరిశీలిస్తున్న పిపిఎస్ఎస్ నాయకులు

ప్రధాన మంత్రి సభల రోడ్లను ఎవరు ఎత్తుకెళ్లారు

- విచారణ జరిపి ప్రజాధనాన్ని కాపాడాలి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

గత నెల 16వ తేదీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్న సందర్భంగా కర్నూలు శివార్లలో ఏర్పాటుచేసిన సభల కోసం కోట్లు వెచ్చించి నిర్మించిన రోడ్లు తొవ్వుకొని ఎత్తుకెళుతున్నా.. స్పందించేవారు కరువయ్యారని పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి, ఐ శ్రీనివాసులు కె.మధుసూదన్, ఎండి యూనూస్, ఈ లక్షణ గౌడ్ విమర్శించారు. శనివారం పట్టణ పౌర సంక్షేమ సంఘం ప్రతినిధి బృందం ప్రధాని సభ జరిగిన ప్రాంతంలో పర్యటించారు. వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి సభ కోసం వేసిన రోడ్లు కనిపించకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఖరీదైన మిక్సింగ్ కంకరతో వేసిన రోడ్లను కుప్పలు వేసి వాహనాల్లో ఎత్తుకెళుతున్నా..సంబంధిత అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కోట్ల రూపాయల విలువైన కంకరను కాంట్రాక్టర్లు తీసుకెళుతున్నారా..? ఇతరులు ఎత్తుకెళు తున్నారా అనే వాస్తవాలను ప్రజలకు వివరించాలని ప్రభుత్వ అధికారులను కోరారు. వెంచర్ల రోడ్ల పై ఉన్న కంకరను అలాగే వదిలేసి.. ప్లాట్‌లలో వేసిన కంకరను రోడ్లు లేని శివారు కాలనీలలో రోడ్లు వేయాలన్నారు. కలెక్టర్ స్పందించి రోడ్లపై కంకరణ దోపిడీ చేసిన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకొని ప్రజాధనాన్ని కాపాడాలని కోరారు. ఈ పర్యటనలో చిత్తారి వెంకటవర్మ, ఎస్ అన్వర్‌బాష, టి. ప్రసాద్, కె. సమీర్ పాల్గొన్నారు.

గాయత్రిని అభినందిస్తున్న టిడిపి నాయకులు బలరామ్‌గౌడ్, తదితరులు

మాక్ అసెంబ్లీకి హాజరయిన విద్యార్థినికి అభినందన

ప్రజాశక్తి- వెల్దుర్తి

శాసనసభ విధానాలను అనుభవపూర్వకంగా పరిచయం చేయాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ మాక్ అసెంబ్లీలో విద్యార్థిని గాయత్రి ప్రతిభ అద్భుతంగ కనపరచి ఆమెలో కనిపించిన సమర్థత, ఆత్మవిశ్వాసం యువతకు ఆదర్శం అని టిడిపి మండల అధ్యక్షుడు టి.బలరాంగౌడ్ ప్రశంసించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన మాక్ అసెంబ్లీ కార్యక్రమంలో కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం వెల్దుర్తి అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని గాయత్రిని శనివారం అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాల ప్రాంగణంలో టిడిపి మండల అధ్యక్షుడు టి. బలరాం గౌడ్ ప్రత్యేకంగా సన్మానించారు. ఆమెకు రూ.పదివేల నగదు బహుమతి, శాంతి సందేశాన్ని ప్రతిబింబించే గౌతమ బుద్ధుని విగ్రహం అందజేశారు. టిడిపి నాయకులు రామల్లకోట రామకష్ణ ఆచారి రూ.2500 నగదు బహుమతిని అందించారు. వారు మాట్లాడుతూ శాసనసభ విధానాలను అనుభవపూర్వకంగా పరిచయం చేయడం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా నిలిచిన గాయత్రి సమకాలీన సామాజిక సమస్యలపై స్పష్టమైన అవగాహన, సమర్థవంతమైన సంభాషణా నైపుణ్యం, ధైర్యంగా ఇచ్చిన వ్యాఖ్యానాలు ఆమెను అందరి దష్టిని ఆకర్షించేలా చేశాయని అభినందించారు. అనంతరం గాయత్రి విజయంపై డిసీ శ్రీదేవి, ప్రిన్సిపల్ ప్రసన్న కుమారి తమ ఆనందం వ్యక్తం చేస్తూ "రాజ్యాంగం, ప్రజాప్రతినిధుల బాధ్యతలపై మరింత అవగాహన కలిగించడంలో ఈ మాక్ అసెంబ్లీ మంచి వేదికగా నిలిచిందని భవిష్యత్‌లో ప్రజలకు సేవ చేసే మార్గంలో ఇది గొప్ప ప్రేరణ" అని తెలిపారు. డిసిఒ శ్రీదేవి, ప్రిన్సిపల్ ప్రసన్న కుమారి, ఉపాధ్యాయులు స్వర్ణ కుమారి, పలువురు నాయకులు, యువకులు గాయత్రిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. టిడిపి నాయకులురామచంద్రుడు, ఎర్రబజారు, ఎస్ఎంసి చైర్మన్ బాబురావు, యూనిట్ ఇంచార్జ్ రాంబాబు, సంధ్యపోగు సతీష్ , కిరణ్, సతీష్ ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.